www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 24 ఏప్రిల్ 2025
5
ఏలూరు



ఎన్‌టిఆర్ మెగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్

మండలంలోని ఎన్‌టిఆర్ మినీ స్టేడియంలో టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మెగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు విచ్చేశారు. రిబ్బన్ కట్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. బొరగం శ్రీనివాసులు బ్యాటింగ్ చేయగా స్థానిక ఎస్ఐ రామారావు బౌలింగ్ చేసి కాసేపు అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ క్రీడలు అనేది చాలా మంచి కార్యక్రమని, యువత ప్రతిఒక్కరూ ఆటల్లో పాలుపంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేతలు శాఖమూరి సంజీవులు,కట్టం రాంబాబు, కురిమెళ్ల సుధాకర్, కోటిపల్లి ముత్యాలరావు, కొమ్మన వెంకటేశ్వరరావు, కరటూరి రాధాకృష్ణ, జాగర్లమూడి శ్రీకాంత్, చాపర్ల శ్రీను, పసుపులేటి లక్ష్మయ్య, కొండపల్లి అచ్చిరాజు, గొంది నాగేశ్వరావు, కర్నూరపు గోపాలకృష్ణ, అమరవరపు వెంకన్న, పాండురు సురేంద్ర, బీరం అంజి, చిట్టిపోతుల పోసి, షేక్ సలీం, సరిహద్దుల వీర్రాజు, పుల్లారావు పాల్గొన్నారు.

'పది'లో బాలికలదే పైచేయి.!



77.24 శాతం ఉత్తీర్ణతతో జిల్లాకు 21వ స్థానం

గతేడాదికన్నా మూడు శాతం తగ్గిన ఉత్తీర్ణత

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మరోసారి జిల్లాలో బాలికలే పైచేయి సాధించారు. రాష్ట్రంలో ఏలూరు జిల్లా 21వ స్థానం సాధించింది. 77.24 శాతం ఉత్తీర్ణతతో జిల్లా 21వ స్థానంలో నిలిచింది. 2021-22లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా 57.55 శాతం ఉత్తీర్ణత సాధించగా, 2022-23లో ఏలూరు జిల్లా 64.35 శాతం, 2023-24లో ఏలూరు జిల్లా 80.08 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ సంవత్సరం మూడుశాతం ఉత్తీర్ణత తగ్గిపోయింది. ఏలూరు జిల్లావ్యాప్తంగా మొత్తం 22,365 మంది పరీక్షకు హాజరవ్వగా 77.24 శాతంతో 17,274 మంది ఉత్తీర్ణత సాధించారు. దీనిలో 72.94 శాతంతో 8,146 మంది బాలురు ఉత్తీర్ణత సాధించగా, 81.52 శాతంతో 9,128 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా ఆన్‌లైన్‌లో ఈ నెల 24వ తేదీ నుండి మే ఒకటో తేదీ రాత్రి 11 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని డిఇఒ ఎం.వెంకటలక్ష్మమ్మ తెలిపారు. రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ చేసుకోవాలనుకునే అభ్యర్థులు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు మాత్రమే ఫీజు చెల్లించాలని, రీకౌంటింగ్‌కు సబ్జెక్టుకు రూ.500 చొప్పున, రీ వెరిఫికేషన్‌కు సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించాలని తెలిపారు. సిఎఫ్‌ఎంఎస్ సిటిజన్ చలానా ద్వారా చేసిన చెల్లింపులు ఆమోదించబడవని, తిరిగి చెల్లించబడవని, సర్దుబాటు చేయబడవని తెలిపారు. అలాగే మే 19వ తేదీ నుంచి మే 28వ తేదీ వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారని, ఏప్రిల్ 24వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు అపరాధ రుసుం లేకుండా ఫీజులు చెల్లించవచ్చని, రూ.50 అపరాధ రుసుంతో మే ఒకటో తేదీ నుంచి పరీక్ష తేదీ ముందు రోజు వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.

ఇక జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో ఏలూరు ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని బి.గగనశ్రీ 597 మార్కులతో మొదటి స్థానంలోనూ, నూజివీడులోని కుమార్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని కె.డింపుల్ 596 మార్కులతో రెండో స్థానంలోనూ, జంగారెడ్డిగూడెంలోని విద్యా వికాస్ పాఠశాల విద్యార్థి కె.రుష్మిత లక్ష్మీసాయి 596 మార్కులతో మూడో స్థానంలోనూ నిలిచారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్స్ వివరాలు చూస్తే ఆగిరిపల్లి మండలం ఎం.సూరవరం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి జి.జనార్ధన్‌బాబు 588 మార్కులతో మొదటి స్థానంలోనూ, మండవల్లి మండలం లింగాల జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి బి.ధీరజ్‌సాయి విశాల్ 587 మార్కులతో రెండో స్థానంలోనూ, కలిదిండి జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి నాయుడు హర్షవర్ధిని 586 మార్కులతో మూడో స్థానంలోనూ, కామవరపుకోట జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి సిహెచ్.సూరదీప్తి 586 మార్కులతో నాలుగో స్థానంలోనూ నిలిచారు.



ఏలూరులో ఓ పాఠశాల వద్ద విద్యార్థినుల కేరింతలు

టాటా.. బాయ్ బాయ్..!

నేటి నుంచి పాఠశాలలకు సెలవులు

కేరింతల నడుమ విద్యాసంస్థలను వీడిన విద్యార్థులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఈ నెల 24 నుంచి జూన్ 11వ తేదీ వరకు పాఠశాల విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. దీంతో చివరి రోజైన బుధవారం విద్యార్థులు ఉల్లాసంగా.. ఉత్సాహంగా కన్పించారు. నగరంలోని అన్ని పాఠశాలలు విద్యార్థులను బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి వదిలివేయడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ, ఒకరికొకరు కరచాలనం చేసుకుంటూ ఆనందంగా పాఠశాల ప్రాంగణాల నుంచి కదిలారు. మళ్లీ పాఠశాలల పునఃప్రారంభం రోజైన జూన్ 12న కలుద్దాం అంటూ టాటా.. బాయ్ బాయ్ అని చెప్పుకున్నారు. హాస్టళ్లలో ఉంటున్న తమ పిల్లలను తీసుకువెళ్లేందుకు తల్లిదండ్రులు పాఠశాలల వద్దకు రావడంతో పాఠశాల ప్రాంగణాలన్నీ కిటకిటలాడాయి. అమీనాపేటలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాల ప్రాంగణంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి పెట్టెలు, బ్యాగులు, ఇతర సామాన్లు పట్టుకుని ఆటోలు ఎక్కి బస్టాండ్‌కు వెళ్తున్న దృశ్యాలు కన్పించాయి.

టీమ్ వర్క్‌తో జిల్లాను అగ్రభాగాన నిలపాలి

తాగునీటి ఎద్దడి నివారణకు అత్యధిక ప్రాధాన్యత

ఆర్అండ్ఆర్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - ఏలూరు



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి మనోహర్

పేద ప్రజల సంక్షేమం కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లక్ష్య సాధనకు అధికారులంతా టీమ్‌వర్క్‌తో పని చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఏలూరు జిల్లాను ఐదో స్థానం నుంచి మూడో స్థానానికి తీసుకురావాలన్నారు. ల్యాండ్ అసైన్‌మెంట్‌లో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ప్రణాళికాబద్ధంగా ల్యాండ్‌బ్యాంక్ ఏర్పాటు చేసి పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు కల్పించాలన్నారు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పి-4 కింద ప్రతి కుటుంబంలో ఒకరికి ఉపాధి, వ్యాపారవేత్తగా తీసుకురావడానికి అనువైన పరిస్థితులు కల్పించాలన్నారు. జిల్లాలో వెదురుతో తయారుచేసే ఉత్పత్తులకు ఇతర జిల్లాల్లో మార్కెటింగ్ సదుపాయం కలిగేలా నైపుణ్య శిక్షణ అందించాలన్నారు. అవసరమైన వెదురు సరఫరాలో ఎటువంటి అవరోధాలూ లేకుండా అటవీశాఖ అధికారులు చూడాలన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ రెండో దశలోనూ లబ్ధిదారులకు అందించడంలో ఎంపిడిఒలు, తహశీల్దార్లు సమిష్టిగా సమీక్షించాలన్నారు. హౌసింగ్ విషయంలోనూ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. తాగునీటి విషయంలో అత్యధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. దీనికోసం కలెక్టర్ వారి దగ్గర అందుబాటులో నిధులు ఉంచామన్నారు. పోలవరం ఆర్అండ్ఆర్ కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులకు ప్రాధాన్యతనిచ్చి నిధులు కేటాయించాలన్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లా అభివృద్ధే ధ్యేయంగా ప్రతినెలా రెండు, మూడు రోజులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని తెలిపారు. రెవెన్యూ సమస్యలు తలెత్తకుండా తహశీల్దార్లు తమ స్థాయిలో స్పందిస్తే కలెక్టర్, జెసి వరకు రావని ఆయన స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్‌లో అందే అర్జీలను వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలన్నారు. సమావేశంలో కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాదిగల సంక్షేమం, అభివృద్ధికి కృషి

రద్దు చేసిన 28 పథకాలను పునరుద్ధరిస్తాం

ఎపి మాదిగ సంక్షేమ సహకార సంస్థ లిమిటెడ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

ప్రజాశక్తి - ఏలూరు



ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులతో మాదిగల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని ఎపి మాదిగ సంక్షేమ సహకార సంస్థ లిమిటెడ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. బుధవారం స్థానిక ఎస్‌సి కార్పొరేషన్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు ఒక రూపాయీ ఖర్చు చేయలేదని, నిధులు పక్కదారి పట్టించారని అన్నారు కూటమి ప్రభుత్వంలో నిధులు నూటికి నూరుశాతం వినియోగించి మాదిగల సంక్షేమానికి కృషి చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే తన ప్రథమ కర్తవ్యమన్నారు. ఎస్‌సిల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్వయం ఉపాధి, ఎస్‌సి కార్పొరేషన్ కింద రుణాలు, అంబేద్కర్ విదేశీ విద్య వంటి 28 పథకాలను రద్దు చేసి ఎస్‌సిలకు తీరని అన్యాయం చేశారన్నారు. గత ప్రభుత్వం ఎస్‌సిలకు రద్దు చేసిన 28 పథకాలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా జిల్లాలకు తొలివిడతగా 1740 యూనిట్లకుగాను రూ.58.60 కోట్లు మంజూరయ్యాయని, ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని పారదర్శంగా మంజూరు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌సి సొసైటీ కార్య నిర్వాహక సంచాలకులు ఎం.ముక్కంటి, నాయకులు పొలిమేర హరికృష్ణ, మార్లపూడి పాల్‌రాజు, బయ్యారపు రాజేశ్వరరావు, కొమ్ముల రాజేష్, జుంజి మోజేస్, శ్రీరామరమేష్ తదితరులు పాల్గొన్నారు.

అదనంగా 10 వేల టన్నుల ధాన్యం సేకరణ

జెసి ధాత్రిరెడ్డి

ప్రజాశక్తి - భీమడోలు

మండల పరిధిలో ధాన్యం సేకరణ నిర్ణీత లక్ష్యం పూర్తయిన నేపథ్యంలో మరొక పది వేల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించి, ఆ మేరకు అవసరమైన చర్యలను చేపట్టామని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి తెలిపారు. గుండుగొలనులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, రైతులకు చెల్లింపులు, అందుబాటులో ఉన్న గోనె సంచుల నిల్వలు ఇతర అంశాలను పరిశీలించారు. గోనె సంచుల నాణ్యతను పరిశీలించారు. రైతులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ఉషారాణి మండలానికి తొలుత కేటాయించిన 32,500 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయిందని, రైతుల ఖాతాలకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సొమ్ములు జమవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి డాక్టర్ హబీబ్ భాష, ఎడి పియుఆర్.కుమారి, తహశీల్దార్ రమాదేవి, కూటమి నాయకులు సిరిబత్తిన కొండబాబు పాల్గొన్నారు.



గోనె సంచులను పరిశీలిస్తున్న జెసి ధాత్రిరెడ్డి

పర్యాటకులపై ఉగ్రదాడి దారుణం

మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి దారుణమని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉగ్రదాడిలో అమాయకుల మృతి బాధాకరం: ఎంపీ

ఏలూరు సిటీ: పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అమాయకులు చనిపోవడం, వారిలో ఇద్దరు మన రాష్ట్రం వారు ఉండటం తనను కలిచివేసిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు దాడికి పాల్పడటం హేయమైన చర్యగా ఎంపీ అభివర్ణించారు. ఘటన దురదృష్టకరమని, మృతుల కుటుంబాలకు ఎంపీ ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఏలూరు ఎంఎల్‌ఎ ఖండన

జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రదాడిని ఎంఎల్‌ఎ బడేటి చంటి తీవ్రంగా ఖండించారు. తన క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎంఎల్‌ఎ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయాలపాలైన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కుమార్ విద్యాసంస్థల ప్రభంజనం

596 మార్కులతో డివిజన్ ఫస్ట్ : కుమార్ విద్యాసంస్థల అధినేత పివి కుమార్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్



విద్యార్థిని అభినందిస్తున్న కుమార్

పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో నూజివీడు కుమార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఆ స్కూల్‌కు చెందిన కె.డింపుల్ 596 మార్కులతో డివిజన్ ఫస్ట్ ర్యాంకర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కుమార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యాసంస్థల అధినేత పివి.కుమార్ మాట్లాడుతూ 25 సంవత్సరాల సుదీర్ఘ విద్యాసంస్థ నిర్వహణ ప్రయాణంలో ఎన్నో విజయాలను చవిచూశామన్నారు. సొంత సంస్థగా భావించి విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రుల నమ్మకానికి చక్కని ఫలితం లభించిందన్నారు. 590కి పైగా మార్కులను ఎనిమిది మంది విద్యార్థులు, 550కి పైగా మార్కులను 80 మంది విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. యావరేజ్‌గా ప్రతి సబ్జెక్టులో 85 శాతం మార్కులు సాధించినట్లు వివరించారు. తమ విద్యాసంస్థలోని విద్యార్థులు గతంలో 590, 592, 594 మార్కులను సాధించినట్లు చెప్పారు. ఆ రికార్డులను సైతం మళ్లీ తమ విద్యార్థులే బద్దలు కొట్టడం చరిత్రగా పేర్కొన్నారు. రానున్న కాలంలో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించేందుకు అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అర్హులందరికీ సొంతిల్లు

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - బుట్టాయగూడెం



లబ్ధిదారురాలితో మాట్లాడుతున్న మంత్రి మనోహర్

అర్హులైన ప్రతి గిరిజనుడికీ సొంతిల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. పులిరాముడుగూడెంలో పిఎం జన్మజాతి ఆదివాసీ న్యాయ మహా అధ్యయన్ (జన్మహా) కేంద్ర పథకం కింద ఇంటి నిర్మాణ పనులను అధికారులతో కలిసి మంత్రి బుధవారం పరిశీలించారు. లబ్ధిదారు బి.మాధవిని కలిసి ఇంటి నిర్మాణ పనులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ పిఎం (జన్మహా) పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిరుపేదలైన గిరిజనులకు 340 గజాల్లో రూ.3.39 లక్షల వ్యయంతో ఇళ్లను నిర్మిస్తుందన్నారు. బుట్టాయగూడెం మండలానికి 410 ఇళ్లు మంజూరయ్యాయని, వాటిని జూన్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి వెంట ఎంఎల్‌ఎలు చిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాస్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, మాజీ ఎంఎల్‌ఎ ఘంటా మురళీ రామకృష్ణ, స్థానిక నాయకులు కొటికలపూడి గోవిందరావు, జి.సువర్ణరాజు పాల్గొన్నారు.

వినతుల శాశ్వత పరిష్కారానికి చర్యలు : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ



వినతులు స్వీకరిస్తున్న ఎంఎల్‌ఎ బడేటి చంటి

కేవలం వినతులు స్వీకరించడంతోనే సరిపెట్టకుండా వాటి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి చెప్పారు. దీంతో ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై మరింత నమ్మకం ఏర్పడిందన్నారు. స్థానిక ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయానికి బుధవారం పలువురు వినతులు అందజేశారు. దీనిపై స్పందించిన ఎంఎల్‌ఎ ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఎంఎల్‌ఎ చంటి మాట్లాడుతూ ఒకపక్క ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే మరోపక్క ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టామన్నారు. భవిష్యత్తులో సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండో-సాక్సన్‌కు మరోసారి మండల ఫస్ట్

ప్రజాశక్తి - ముదినేపల్లి



ముదినేపల్లిలోని ఇండో సాక్సన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో విజయభేరి మోగించి వరుసగా రెండోసారి మండల ఫస్ట్ సాధించారు. బుధవారం ఉదయం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో ఇండో సాక్సన్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారు. పాఠశాలకు చెందిన కాగిత దేవి వీర వెంకట శృతి 600 మార్కులకు 590 మార్కులు సాధించి ముదినేపల్లి మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. ఇదే పాఠశాలకు చెందిన ఉండ్రగుంట కీర్తి 579 మార్కులు సాధించి పాఠశాలలో రెండో స్థానంలో, బొర్రా ఆనంద్ 573 మార్కులతో పాఠశాల స్థాయిలో మూడో స్థానంలో నిలిచారు. గతేడాది కూడా ఇదే పాఠశాల విద్యార్థి కాగిత ఈశ్వర్ చరణ్ తేజ్ పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో 588 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ సాలీ, స్కూల్ కరస్పాండెంట్ ఎంజె.జార్జ్, స్కూలు యాజమాన్యం అభినందించారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి

10వ తేదీలోగా ఎన్‌సిడి సర్వే పూర్తి

ఎన్ఆర్‌పేట యుపిహెచ్ఎస్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజారోగ్యంపై చేపట్టిన ఎన్‌సిడి (నాన్ కమ్యూనికబుల్ డిసీజస్) సర్వేను మే పదో తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నరసింహరావుపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా హెల్త్ సర్వీసెస్‌పై సమీక్షిస్తూ ఎన్‌సిడి సర్వే 3.0 గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వేపై మెడికల్ ఆఫీసర్‌ను సమీక్షిస్తూ మే పదో తేదీలోగా ఎన్‌సిడి సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేలో ఎటువంటి లోపాలూ లేకుండా ఇంటింటికీ వెళ్లి వారికి అవసరమయ్యే పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. యుపిహెచ్ఎస్ పరిధిలో ఎవరైతే తక్కువ సర్వే చేశారో వారికి షోకాజ్ నోటీసు ఇవ్వాలని డిఎంహెచ్ఒను ఆదేశించారు. కార్యక్రమంలో యుపిహెచ్ఎస్ వైద్యురాలు పి.ప్రగతి, ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.నరేంద్రకృష్ణ, తహశీల్దార్ శేషగిరి, పలువురు ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల హాస్టల్‌కు స్థల పరిశీలన

ఏలూరు మెడికల్ కళాశాలకు అవసరమైన సీనియర్ హాస్టల్ బ్లాక్స్ నిర్మాణం కోసం స్థల సేకరణకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి బుధవారం స్థల పరిశీలన చేశారు. మెడికల్ కాలేజీ అధికారులకు స్థలాన్ని అప్పగించడానికి సాధ్యాసాధ్యాలను ధ్రువీకరించడానికి స్థానిక కలెక్టరేట్ సమీపంలోని సుమారు 1.55 సెంట్లు ఏటిగట్టు స్థలాన్ని ఆమె పరిశీలించారు. కలెక్టర్ వెంట తహశీల్దారు శేషగిరి, ఎపిఎంఎస్ఐడిసి ఇఇ రాంబాబు తదితరులు ఉన్నారు.



పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి

అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

జిల్లా ఎస్‌పి ప్రతాప్ శివకిషోర్ -ఉప్పుటేరు వద్ద ఆధునిక అవుట్ పోస్టు ప్రారంభం

ప్రజాశక్తి - కైకలూరు రూరల్

జిల్లా సరిహద్దు ఉప్పుటేరు వంతెన వద్ద ఏర్పాటు చేసిన పోలీసు అవుట్‌పోస్టును జిల్లా ఎస్‌పి ప్రతాప్ శివకిషోర్ బుధవారం ప్రారంభించారు. రాజు గోపాల్‌రాజు సౌజన్యంతో ఆధునిక అవుట్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలను అమర్చారు. ఈ సందర్భంగా ఎస్‌పి అక్కడ విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడం, మత్తు పదార్థాలు, సారా ఇతర అక్రమ రవాణాను నివారించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నిత్యం వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కైకలూరు రూరల్ సిఐ వి.రవికుమార్, ఎస్ఐ రాంబాబు రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్లలో ఎస్‌పి తనిఖీలు నిర్వహించారు. సిబ్బందిని అభినందిస్తూ ప్రశంసాపత్రాలు అందించారు.

వట్లూరు అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఏలూరు



పదో తరగతి ఫలితాల్లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులం, వట్లూరు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులాల్లో 97 శాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానం, పెదపాడు మండలంలోని అన్ని పాఠశాలల్లో మొదటి స్థానంలో నిలిచారు. టి.మహాలక్ష్మి 563 మార్కులతో పెదపాడు మండలంలో రెండో స్థానం సాధించగా, కె.శృతి 558 మార్కులతో మూడో స్థానం, జి.సుష్మ 556 మార్కులతో పాఠశాలలో మూడో స్థానం సాధించారు. ఈ ఫలితాల్లో 15 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించగా, తెలుగు లో ముగ్గురు విద్యార్థులు వందకు వంద, సైన్స్‌లో ఒక విద్యార్థి వందకు వంద మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

శ్రీదీప్తి స్కూల్ విద్యార్థుల ఘన విజయం


ప్రజాశక్తి - ఏలూరు


జి.రాణి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక పవర్‌పేటలోని శ్రీదీప్తి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఘన విజయం సాధించారు. జి.రాణి 585, ఎం.నాగసరిత 585, గోవింద్‌కుమార్ చౌదరి 585 మార్కులు సాధించారు. పరీక్షలకు 58 విద్యార్థులు హాజరవ్వగా 58 మంది ఉత్తీర్ణత సాధించారు. 18 మంది 550 మార్కులకు పైగా సాధించారు. 34 మంది 500 మార్కులకు పైగా సాధించారు. ఘన విజయం సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శ్రీదీప్త స్కూల్ మేనేజ్‌మెంట్ అభినందనలు తెలిపింది.

శనివారపుపేట హైస్కూల్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - ఏలూరు


లక్ష్మీపూజను అభినందిస్తున్న ప్రముఖులు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శనివారపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.లక్ష్మీపూజ 583 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లో మండల ఫస్ట్‌గా నిలిచింది. ఇదే పాఠశాల విద్యార్థి ఎ.నవీన్ 581 మార్కులతో రెండో స్థానంలో నిలిచాడు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ప్రకాష్‌రావు, ఫస్ట్ అసిస్టెంట్ కెఎస్‌వికె.రాజ్‌కుమార్ పలువురు అభినందించారు.

టాపర్లుగా ఆశాశ్రీశౌర్య, జి.మౌనిక

ప్రజాశక్తి - టి.నరసాపురం



ఆశాశ్రీ


మౌనిక

పదో తరగతి ఫలితాల్లో టి.నరసాపురం హైస్కూల్, బొర్రంపాలెం జిఎన్ఆర్ ప్రయివేట్ స్కూల్, అప్పలరాజుగూడెం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలో టి.నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పసుపులేటి ఆశా శ్రీశౌర్య, బొర్రంపాలెం జిఎన్ఆర్ విద్యా సంస్థ నుంచి జి.మౌనిక 579 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల విద్యార్థి ఎల్.వరుణ్‌సందేశ్ 578 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. మండలవ్యాప్తంగా 61 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ టి.రామ్మూర్తి తెలిపారు. మండలంలో 415 మంది పరీక్షలకు హాజరు కాగా 253 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉత్తమ మార్కులు


ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం


ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులతో యాజమాన్యం, సిబ్బంది

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జంగారెడ్డిగూడెం బాలుర హై స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. 61 శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మూడో స్థానం పొందారు. 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 25 మంది ఉన్నారు. పాఠశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దేవులపల్లి విద్యాబాల 564, దేవులపల్లి వేదబాల 559, అయినపర్తి నైసీ 555 సాధించారు. ఈ సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయులు కెఎస్‌వి.లోవకుమారి, ఎస్ఎంసి ఛైర్మన్ చిక్కాల సత్యనారాయణ అభినందించారు.

ఉషోదయ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - ఉంగుటూరు


సాయిశ్రీని అభినందిస్తున్న బెల్లబ్బాయి

నారాయణపురం ఉషోదయ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తాచాటారని ప్రిన్సిపల్ గుణ్ణం బుల్లెబ్బాయి వెల్లడించారు. 37 మందికి 35 మంది 500 పైబడి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. పి.ఖ్యాతి సాయిశ్రీ 582 మార్కులతో ఉషోదయ పాఠశాల టాపర్‌గా నిలిచారన్నారు. ప్రతి ఇద్దరు విద్యార్థుల్లో ఒకరు 500 పైబడి మార్కులు సాధించడం పట్ల విద్యార్థులను అభినందించారు.

టాపర్లుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

ప్రజాశక్తి - కలిదిండి


హర్షవర్ధిని


దుర్గశ్రీ

పది ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు 80 శాతం ఉత్తీర్ణతతో పాటు మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకుని సత్తా చాటారని ఎంఇఒలు ఎ.రవిప్రకాష్, వి.శ్రీనివాసరావు తెలిపారు. కలిదిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నాయుడు హర్ష వర్ధిని 586 మార్కులతో మండల ప్రథమ స్థానం, భాస్కర రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి తాడిశెట్టి దుర్గ శ్రీ 576 మార్కులతో ద్వితీయస్థానం సాధించారు. మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి ఉన్నతికి కషి చేసిన ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను ఎంఇఒలు అభినందించారు.

తనను బహిష్కరించి వేధిస్తున్నారని ఫిర్యాదు

అధికారుల విచారణ

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

జీలుగుమిల్లి గ్రామానికి చెందిన మాల దాసరి సామాజిక తరగికి చెందిన తనను అదే సామాజిక తరగతికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆయా కుటుంబాల్లో జరుగుతున్న శుభ, అశుభ కార్యక్రమాలకు పిలవకుండా బహిష్కరిస్తున్నారని అప్పారావు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఇరు సామాజిక తరగతులకు చెందిన పలువురిని తహశీల్దార్ కార్యాలయనికి పిలిపించి ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఉదయ్, ఎస్ఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో విచారణ చేశారు. ఒకే సామాజిక తరగతికి చెందిన వారు ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు చేసుకోవడంతో వారిని మందలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యక్తిగత కక్షలను సామాజిక తరగతి పైకి నెట్టి వివాదాలు సృష్టించుకోవద్దని, కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తెల్లం దుర్గారావు, ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన డివైఇఒ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఉన్న శ్రీ అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నూజివీడు ఉప విద్యాశాఖాధికారి సేవియా బుధశారం సందర్శించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రాధికా రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులందరూ ప్రమోషన్ లిస్టులు రెడీగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఎంత మంది ఉన్నారో తెలుసుకున్నారు. అడ్మిషన్స్ ఎక్కువగా పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. వంట ఏజెన్సీ వారితో మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని రుచికరంగా వండాలని కోరారు.

ఘనంగా తుమ్మగూడెం ఉర్దూ పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - చాట్రాయి

మండలంలోని ఎంపిపిఎస్ ఉర్దూ పాఠశాల వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఎస్ఎంసి ఛైర్మన్ షేక్ హసీనా, వైస్ ఛైర్మన్ ఎస్‌కె.అయోష తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు హాజరైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంపా వెంకట్రావు తెలిపారు. పిల్లలతో నాటకాలు వేయించి విద్యాపరమైన బహుమతులు అందించినట్లు చెప్పారు. ఇలాంటి వార్షికోత్సవ వేడుక నిర్వహించడం వల్ల పిల్లల్లో ఉన్న అంతర్గత నైపుణ్యత వస్తుందన్నారు. సెలవుల్లో కూడా పిల్లలు క్రమశిక్షణతో ఉండాలని, ఎండలో ఎక్కువగా తిరగకూడదని, తరచూ మజ్జిగ, కొబ్బరి నీళ్లు మజ్జిగ తాగాలని పిల్లలకు సూచించారు.

ఎల్‌బిసి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఏలూరు


చరణ్‌సాయి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎల్‌బిసి విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సిహెచ్.చరణ్‌సాయి 594 మార్కులు, ఎ.మృదులసాయిదుర్గ 594 మార్కులు, పి.మేఘన 591 మార్కులు సాధించారు. 32 మంది విద్యార్థులు 550 కి పైగా మార్కులు సాధించారు. 70 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. పరీక్షకు హాజరైన ప్రతి ముగ్గురు విద్యార్థుల్లో ఒక్కరికి 500 పైన మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను, శ్రేయోభిలాషులను పలువురు అభినందించారు.

లిటిల్ స్టార్ హైస్కూల్ ప్రభంజనం

ప్రజాశక్తి - కుక్కునూరు


కె.తరుణ్

పదో తరగతి ఫలితాల్లో మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి లిటిల్ స్టార్ హై స్కూల్ మండలంలో అగ్ర గ్రామిగా నిలిచింది. కె.తరుణ్ 543 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం, పి.అన్వేష్ ద్వితీయ స్థానం, మరో విద్యార్థి తృతీయ స్థానం సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపల్ ఆది సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు. లిటిల్ స్టార్ స్కూలుకు చెందిన 31 మంది పరీక్షలకు హాజరు కాగా 30 మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలో స్థానిక జెడ్‌పిహెచ్ పాఠశాల నుంచి 52 మంది పరీక్షలు రాయిగా 33 మంది ఉత్తీర్ణులయ్యారు. సీరవల్లిలో 46 మందికి 26 మంది, మాధవరం ఆశ్రమ పాఠశాల నుంచి 18 మందికి 16 మంది, కెజిబి కుక్కునూరు పాఠశాల నుంచి 40 మందికి 30 మంది ఉత్తీర్ణులయ్యారు.

ముదినేపల్లి టాపర్లుగా శృతి, జాహ్నవి

ప్రజాశక్తి -ముదినేపల్లి


శృతి


జాహ్నవి

మండలలో పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు తమ సత్తాను చాటారు. ప్రభుత్వ పాఠశాలల్లో మండలంలోని పెదగొన్నూరు హైస్కూల్ విద్యార్థి రెడ్డి సందీప్ 573 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించగా, గురజ, ముదినేపల్లి హై స్కూళ్లకు చెందిన టి.లహరిశ్రీ, 565, బొర్రా త్రివేణి 565 మార్కులతో మండల ద్వితీయ స్థానం సాధించగా, వడాలి హై స్కూల్ విద్యార్థిని యార్లగడ్డ యశస్విని 561 మార్కులతో మండల తృతీయ స్థానం సాధించింది. అలాగే ఇండో సాక్షన్ హై స్కూల్ వరుసగా రెండోసారి మండల ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఈ స్కూల్ విద్యార్థిని కాగిత శృతి 590 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించింది. సహాయమాత హై స్కూల్ విద్యార్థిని ముక్కు జాహ్నవి 590 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ రెండు స్కూల్స్‌కు చెందిన విద్యార్థినులు ప్రయివేట్ పాఠశాలల్లో మండల ప్రథమ స్థానం సాధించగా, లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థిని రుచితశ్రీ 588 మార్కులతో మండల ద్వితీయ స్థానం, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ (పెయ్యేరు) విద్యార్థిని ఎర్రంశెట్టి సాయి పావని 587 మార్కులతో మండల తృతీయ స్థానం సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా స్కూల్స్ యాజమాన్యం అభినందించింది.

కె.సాయిపవన్‌కుమార్ మండల ఫస్ట్

ప్రజాశక్తి - జీలుగుమిల్లి


సాయిపవన్‌కుమార్


హేమసాయిలక్ష్మి

పదో తరగతి పరీక్షలకు మండలవ్యాప్తంగా 354 మంది హాజరు కాగా 192 మందిఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ కె.శ్రీనివాస్ తెలిపారు. ఉత్తీర్ణత శాతం 54 శాతం నమోదైందని చెప్పారు. జీలుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.సాయిపవన్‌కుమార్ అనే 568 మార్కులతో మండల ప్రథమస్థానం సాధించగా, కామయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.హేమసాయిలక్ష్మి 555 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు ఎంఇఒ-2 ఎస్.బుచ్చయ్య తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ మండల ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి సాయిపవన్‌కుమార్‌ను ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయురాలు టి.చంద్రావతితో పాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

కొయ్యలగూడెం టాపర్‌గా స్నేహవర్షిని

ప్రజాశక్తి - కొయ్యలగూడెం


స్నేహవర్షిణి

సాయిరాకేష్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుంచి పదో తరగతి పరీక్షల్లో పసుపులేటి స్నేహవర్షిని 594 మార్కులతో మండలంలో మొదటి స్థానం సాధించింది. పొంగుటూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబానికి చెందిన స్నేహ వర్షిని, పసుపులేటి శ్రీనివాస్ మాధవిలా కుమార్తె. ఆమె కష్టం, అంకితభావంతో ఈ విజయం సాధించి గ్రామానికి, స్కూలుకు గౌరవం తెచ్చిందని స్కూల్ యాజమాన్యం తెలిపింది.

విద్యార్థిని పూజితకు సత్కారం

ప్రజాశక్తి - చింతలపూడి


పూజితను అభినందిస్తున్న ప్రముఖులు

చింతలపూడి సుబ్బరాజు ప్రభుత్వ హై స్కూల్‌లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 585 మార్కులు సాధించిన పూజితను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు రామారావు, కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఉపాధ్యాయుల బోధన వల్ల ఇది సాధ్యమైనట్లు తెలిపారు. ఇదే పాఠశాలలో ఎనిమిది మంది 500పైగా మార్కులు సాధించారన్నారు. ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణను, ఉపాధ్యాయులను అభినందించారు.

సి.గుడిపాడు పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - చాట్రాయి


రేవతి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సి.గుడిపాడు ప్రభుత్వ పాఠశాలలో 24 మంది విద్యార్థులకు 24 మంది ఉత్తీర్ణత సాధించి నూరు శాతం సాధించారు. చిన్నంపేట పాఠశాలలో 75 మంది విద్యార్థులకు 60 మంది ఉత్తీర్ణత సాధించారు. పరసా రేవతి 576 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. మర్లపాలెం పాఠశాల విద్యార్థిని గుర్రం నిఖిల 575 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రయివేట్ పాఠశాలల్లో చాట్రాయి వికాస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని అందే అక్షయ 577 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచింది. ఉషోదయ చనుబండ పాఠశాల విద్యార్థి కోపూరు తిరుపతిరావు 576 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.

లక్కవరం హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం


తేజస్వి

పది ఫలితాల్లో లక్కవరం హై స్కూల్ విద్యార్థి 558 మార్కుల సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. లక్కవరం శ్రీ రాజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పులి తేజస్వి 558 మార్కులతో లక్కవరంలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఆమెను పలువురు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఘన విజయం

ప్రజాశక్తి - వేలేరుపాడు


హర్షవర్ధన్


భావనశరణ్య

మండలవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలకు 150 మంది హాజరవ్వగా 136 మంది ఉత్తీర్ణత సాధించారని ఇన్‌ఛార్జి ఎంఇఒ శ్రీనివాస్ తెలిపారు. జెడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థులు మండల ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారని తెలిపారు. రంకిరెడ్డి హర్షవర్ధన్ 549 మార్కులతో ప్రథం, కర్నాటి భావన శరణ్య 544 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఎం.పరిమళ 542, వలపర్ల డేవిడ్‌రాజ్ 536 మార్కులు సాధించారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను హైస్కూల్ హెచ్ఎం రామకృష్ణతో పాటు పలువురు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - చింతలపూడి


కారుణ్య

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. చింతలపూడి ప్రభుత్వ సుబ్బరాజు ప్రభుత్వ పాఠశాలకు చెందిన కె.పూజిత 586 మార్కులు సాధించింది. ఎపిఆర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన కారుణ్య 577, భాష్యం స్కూల్ విద్యార్థి కుశాల్ 576 మార్కులు సాధించారు. చింతలపూడి ప్రభుత్వ పాఠశాలలో గతంలో 58 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇప్పుడు 70 శాతం సాధించారు. యర్రగుంటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ముదరాకోలా ఇందుప్రియ 537, కోలా నాగ పావని 523, నాగదుర్గ 515 మార్కులు సాధించారు. ప్రగడవరం మహాత్మా గాంధీ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి శ్రీహర్ష 506 మార్కులు సాధించారు.

న్యూ జనరేషన్ హవా

ప్రజాశక్తి - ఏలూరు


సిహెచ్.సాత్విక్

పదో తరగతి ఫలితాల్లో స్థానిక న్యూజనరేషన్ హై స్కూల్ విద్యార్థులు సిహెచ్.సాత్విక్ 537 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాడు. 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ ఎన్ఆర్‌కెఎ.ప్రసాద్, బేబీ మేడం, ఇన్‌ఛార్జి వందన అభినందించారు.

మండల టాపర్‌గా ఎం.సువర్ణ

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల


సువర్ణ


రాజేష్

పది ఫలితాల్లో ద్వారకాతిరుమల మండలంలో ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థిని ఎం.సువర్ణ 553 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. జి.కొత్తపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్ విద్యార్థి జి.కొత్తపల్లి కుక్కల రాజేష్ 552 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. మండలంలోని ఎపిఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్ అత్యధిక ఉత్తీర్ణత 96 శాతం నమోదు చేసినట్లు ఎంఇఒ పరసా వెంకట్రావు తెలిపారు. మారంపల్లి జెడ్‌పిహెచ్ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించింది.

'పోలవరం'లో మన్విత ప్రథమ స్థానం

ప్రజాశక్తి - పోలవరం


మన్విత

పది పరిక్షల్లో పోలవరం మండల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచినట్లు పోలవరం ఎంఇఒలు సురేష్ బాబు, సురేంద్రరాయ్ తెలిపారు. మండలంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుంచి 340 మంది పరీక్షలకు హాజరు కాగా 224 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో ప్రయివేట్ యాజమాన్య పాఠశాల సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలో విద్యార్థులు దాక్షారపు మన్విత 585, పందిటి కావ్య వెంటక మహాలక్ష్మి 582, ఏకసిరి కెజియా 570 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో కాలింగి తన్మయి 562, ఉగిరిపల్లి సాయి సుధీర్ 550, తెలగంశెట్టి దుర్గాప్రసాద్ 544 మార్కులు సాధించి మండలంలో తమ ప్రతిభ కనబరచారు. వారిని మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు అభినందించారు.

త్రివిధ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విజయ ఢంకా

ప్రజాశక్తి - నూజివీడు టౌన్


చరిత్రశ్రీని అభినందిస్తున శ్రీనివాస్

పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని త్రివిధ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విజయ ఢంకా మోగించింది. పాఠశాలకు చెందిన బి.చరిత్ర శ్రీ 594 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. స్కూల్ అధినేత సబ్బినేని శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని బి.చరిత శ్రీ టాపర్ గా నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. కె.సాయిరుత్విక్ 593, కె.భవ్యశ్రీ 591, డి.జస్వంత్ 591, పిఎంఎస్.రామ్‌చరణ్ 591, టి.కార్తీక 590, డి.అభిషేయ్ శామ్యూల్ 590 మార్కులు సాధించినట్లు చెప్పారు. మొత్తం 202 మందికి 199 మంది ఉత్తీర్ణత సాధించి 98.5 శాతం పొందినట్లు చెప్పారు. 590కి పైగా మార్కులను ఏడుగురు, 580కిపైగా 20 మంది, 570కి పైగా 17 మంది, 560కి పైగా 18 మంది, 550కి పైగా 14 మంది, 500 మార్కులకు 69 మంది విద్యార్థులు సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల టాపర్‌గా నిలిచిన పిచరిత్రశ్రీ ని, మంచి ఫలితాలు పొందిన విద్యార్థులను అభినందించారు.

'విద్యారోహిణి' వంద శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - బుట్టాయగూడెం


లావణ్య

పదో తరగతి ఫలితాల్లో ప్రయివేట్ పాఠశాల విద్యా రోహిణి హై స్కూల్ విద్యార్థి కె.అంజిబాబు 584 మార్కులు, బుట్టాయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కట్టా లావణ్య 579 మార్కులు సాధించారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుంచి 668 మందికి 429 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో విద్యారోహిణి హై స్కూల్ వంద శాతం ఉత్తీర్ణత సాధించింది.

గురుకుల పాఠశాల విద్యార్థి మండల టాపర్

ప్రజాశక్తి - ముసునూరు


హర్షిణి

పదో తరగతి ఫలితాల్లో ముసునూరు గురుకుల బాలికల పాఠశాల విద్యార్థి కె.సాయిసింధు 578 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల్లో చెక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి హర్షిని 571 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. చెక్కపల్లి చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి బి.యశ్వంత్ 566, లీలాకృష్ణానంద్ 566 ద్వితీయ స్థానంలో నిలిచారు. ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 91 మందికి 73 ఉత్తీర్ణత సాధించారు. పిన్నిబోయిన సాయి చైతన్య 566 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. సాధించారు. గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి.యామిని 544 మార్కులు, రమణక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జై.నాగస్పందన 548, వేల్పుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని 422 మార్కులు సాధించారు. ముసునూరు భారతి విద్యానికేతన్ కాన్వెంట్ విద్యార్థిని కె.జసాఫల్ 529 మార్కులు సాధించింది. ముసునూరు ఎస్ఎస్ఎన్ ప్రయివేట్ కాన్వెంట్ విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. పుచ్చకాయల దివ్య 545 మార్కులు సాధించింది.

ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థుల సత్తా

కొయ్యలగూడెం :మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుంచి 747 మంది పరీక్షకు హాజరవ్వగా 527 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఎంఇఒలు జె.సురేష్‌బాబు, వెంకటేశ్వరరావు తెలిపారు. 70.55 శాతం ఉత్తీర్ణత నసాధించారని తెలిపారు. మండల స్థాయిలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుంచి పసుపులేటి స్నేహవర్షిణి 594 మార్కులతో ప్రథమం, సాయి రాకేష్ బ్రిలియంట్ హై స్కూల్ గవరవరం 590 మార్కులతో మెట్ట నాగ దివ్య ద్వితీయ స్థానాల్లో నిలిచారు. సరిపల్లి ఎంవిఆర్ విద్యా నికేతన్ జొన్నగడ్డ అప్పారావు 589 మార్కులతో మూడో స్థానంలో నిలిచాడు. పరింపూడి జెడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి తోట భార్గవిలక్ష్మిదుర్గ 580 మార్కులతో మొదటి స్థానం, బయన్నగూడెం జెడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి కందుల నోషిత 576 మార్కులతో రెండో స్థానం, పరింపూడి జెడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి 559 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్ విజయఢంకా

ప్రజాశక్తి - ముదినేపల్లి


రుచితశ్రీ


చంద్రబోస్‌కృష్ణ

పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ముదినేపల్లిలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. ఈ స్కూల్ విద్యార్థిని నెరుసు రుచిత శ్రీ 588 మార్కులతో మండలంలోని ప్రయివేట్ పాఠశాలల్లో మండల ద్వితీయ స్థానం సాధించింది. ఈ పాఠశాల నుంచి 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో 65 మంది ఫస్ట్ క్లాస్ సాధించారు. 500 మార్కులకు పైన సాధించిన విద్యార్థులు 37 మంది, 550 మార్కులకు పైన సాధించిన విద్యార్థులు 18 మంది, 580 మార్కులకు పైన సాధించిన విద్యార్థులు ఐదుగురు ఉన్నారు. వీరిలో యలమంచిలి చంద్రబోస్ కృష్ణ 587, పోలగాని సుమలక్ష్మి 581, ఆకుల సుచరిత్ 580, మేడిశెట్టి లక్ష్మి ప్రవళిక 580 అత్యుత్తమ మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఆర్‌వి.నాగరాజు, స్కూల్ కరెస్పాండెంట్ చిట్టూరి నితిన్ అభినందించారు.

నూరు శాతం ఉత్తీర్ణతతో క్రాంతి హైస్కూల్ హవా

ప్రజాశక్తి - కలిదిండి


యశ్వంత్


రజితశ్రీ

మండలంలోని క్రాంతి హై స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ చన్నంశెట్టి కృష్ణ తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణతతో పాటు 500 పైగా మార్కులతో విజయభేరి మోగించారన్నారు. మట్టా యశ్వంత్ 569, బోడావుల రజితశ్రీ 551, నరహరిశెట్టి మనోజ్ఞ శేష సాయి 513, మాదాల దివ్య నాగ మాధురి 507, చన్నంశెట్టి అజయ్ కుమార్ 500 మార్కులు సాధించి ముందంజలో నిలిచారన్నారు. వంద శాతం ఫలితాలతో పాటు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులకు కరస్పాండెంట్ చన్నంశెట్టి కృష్ణ, ప్రిన్సిపల్ చన్నంశెట్టి అజేష్ బాబు అభినందనలు తెలిపారు.

పది ఫలితాల్లో సూర్య ప్రభంజనం

ప్రజాశక్తి - ఉంగుటూరు


లాస్యజాహ్నవి


లక్ష్మీదుర్గ


నయన సాయి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉంగుటూరు మండలంలోనే అత్యధిక మార్కులు సాధించి గొల్లగూడేనికి చెందిన శ్రీ సూర్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ స్కూల్ మండల ప్రథమం, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుందని ప్రిన్సిపల్ వేములపల్లి దుర్గా చైతన్యకుమార్ అన్నారు. 35 మంది పరీక్షలు రాయగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 550 మార్కులు దాటిన వారు 12 మంది, 500 పైగా మార్కులు దాటిన వారు 15 ఉన్నారన్నారు. సొంగా లాస్యజాహ్నవి 586 మార్కులతో మండల ప్రథమస్థానంలో నిలిచారన్నారు. జి.పూజిత లక్ష్మీదుర్గ 584 మార్కులు, ఎం.నయన సాయి 578 మార్కులు సాధించారు. విజేతలను పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు అభినందించారు.